ఘనంగా శ్రీషిర్డీసాయి ఆలయ 11వ వార్షికోత్సవం

విశాలాంధ్ర -వేపాడ: మండలంలోని వావిల పాడు గ్రామంలోని శ్రీషిర్డీ సాయి ఆలయ 11వ వార్షికోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బొడ్డు అప్పలనాయుడు(ఎస్సార్ నాయుడు) జానకి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షి కోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 12గంటల నుంచి ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన లో వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదలను స్వీకరిం చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బోను సింహాద్రి నాయుడు (బోను బాబు), సబ్బవరపు అప్పలనాయుడు, టీడీపీ నాయకుడు గుంటపల్లి దేముడు నాయుడు, బోని గోవింద తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళా శాలలో ఈనెల ఒకటి నుండి నుంచి 30వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ ఆధ్వర్యంలో మన విజయనగరం జిల్లా తరఫున సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరం కోచ్ శ్రీ సంతోష్ ఆధ్వర్యంలో జరుగును. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకొనవచ్చును. ఈ శిక్షణ ఉదయము 6 గంటల నుంచి 8 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి నుంచి ఆరు గంటల వరకు జరుగును. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 8341404041.

గ్రామీణ వికాస బ్యాంక్ సీఎస్పీ ఉప్పాడ కు సన్మానం

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో ఉద్ద వోలు గ్రామంలో గలావల్లి గ్రామీణ వికాస బ్యాంక్ ఉత్తమ సీఎస్పీ గా ఎంపిక కాబడిన ఉద్దవోలు గ్రామం ఉప్పాడ రామారావు ని ఆర్ ఎమ్, బీఎమ్, బ్యాంక్ సిబ్బంది చే సన్మానం నిర్వహించారు. ఈ బ్యాంక్ మిత్రల అభినందన సభ లో పార్వతీపురం అర్ ఎం.పి. రాఘవేంద్రరావు, ఎం ఎం విజయ, పి.దేవి కిరణ్, ఉప్పా రామారావు, సి.హెచ్ హరీశ్, వి.రేణుక, ఎం.హిమబిందు, సిహెచ్ లక్ష్మి పతి, బి.ఉదయ శ్రీ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదలకు అవసరమైతే ప్రాణత్యాగం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విశాఖపట్నం స్టీలుప్లాంటు ప్రయివేటీకరణ నిలుపుదల కోసం అవసరమైతే ప్రాణత్యాగాలు చేయ డానికి, జైళ్లకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు ప్రకటించారు. విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రయివేటీకరణ చేయొద్దని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ శ్రేణుల ఆధ్వర్యం లో బుధవారం ఎస్.కోట దేవి జంక్షన్ వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.కామేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ స్టీలుప్లాంట్ ఏర్పాటు కోసం 32 మంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నారని గుర్తు చేశారు. స్టీల్‌ప్లాంట్ పై ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి పొందుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంటుకు సొంతగనులను కేటాయించకుండా నష్టాలు వచ్చేలా చేస్తోందని ఆరోపించారు. వేల కోట్ల రూపాయల విలువైన భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా విశాఖ స్టీలుప్లాంట్ కు సొంత గనులు కేటాయిస్తే త్వరితగతిన లాభాలబాట పడుతుందని వెల్లడించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ను కనీసం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధిచెప్పే రోజులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విధానాలకు నిరసనగా సీపీఐ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు షేక్ స్వామి, మండల కార్యదర్శి మోపాడ మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కండిపల్లి భీముడు, సీపీఐ నాయకులు వాడపల్లి గోపి, వి.సత్తిబాబు, దోమ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుని ప్రైవేటోడికి అమ్మేస్తున్నా మోదీని ప్రశ్నించే దమ్ములేని సీఎం

విజయనగరంటౌన్: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని 32 మంది బలిదానాలతో, 64 మంది సిపిఐ వామపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమని మోడీ నేతృత్వంలో కార్పొరేట్లకి కారుచౌకగా అమ్మేస్తున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఏఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయి వేటికరణ వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంలో రాస్తారోకో నిర్వ హించారు.

ఈ సందర్భంగా వారు మీడియాలో మాట్లాడుతూ బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకోవాలని, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవాలని ఇప్పటికే ప్రభుత్వరంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నా యన్నారు. ఉక్కు పరిశ్రమని అమ్మేస్తున్నా మోడీని ప్రశ్నించే దమ్ము లేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. 5 కోట్ల ఆంధ్రుల జీవనాడి అయిన విశాఖ ఉక్కు పరిశ్రమని కాపాడుకోదానికి జరుగుతున్న ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బిజెపి ప్రభుత్వం పై రణభేరి మోగించడానికి జరుగుతున్న కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు, యువజన, విద్యార్థులు, మహిళలు పెద్దఎత్తున కదలిరావాలని పిలుపునిచ్చారు. రాస్తారోకో కార్యక్రమానికి సిపిఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రంగరాజు, రెడ్డి.శంక ర్రావు, సరగడ రమేష్ లు పాల్గొని మద్దత్తు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని, ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కె.స్రవంతి, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు, సీపీఐ నాయకులు అప్పురుబోతు జగన్నాధం, ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు బూర వాసు, సిఐటియు నాయకులు బి.రమణ, జగన్మోహన్, లక్ష్మీ, రవికుమార్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా నాయకులు రామ్మోహన్, హర్ష విద్యార్థులు, యువజనలు, మహిళలు, కార్మికులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీకి ప్రజల బుద్ధి చెప్పండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ రెండోసారి అధికారం చేపట్టి నప్పటి నుండి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ వర్గాలకు అప్పగించడానికి విమానయాన, తంతి తపాలా, ఎల్ఐసి తదితర సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి కుట్రలు చేస్తున్నారని అందులో భాగంగానే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో అలనాడు సిపిఐ అనేకమంది ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తే అనేకమంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, పిసిసి సభ్యులు ముప్వల శ్రీనివాసరావు, ముగడ వెంకటరమణ, సీపీఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా నాయకులు వి.కృష్ణ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ బొమ్మ వద్ద బుధవారం రాస్తారోకో నిర్వహించారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు, మోడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం, సీపీఐ నాయకులు ఎస్.గోపాలం, ఎ. సురేష్, జి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసంచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏఐవైఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ పిలుపు

విజయనగరంటౌన్: ఏఐవైఎఫ్ 64వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు బుధవారం జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బూర వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ముందుగా స్థానిక బల్లివీధి శాఖలో ఏఐవైఎఫ్ జెండాని మాజీ ఏఐవైఎఫ్ మాజీ నాయకులు అప్పురుబోతు జగన్నాధం ఎగురవేశారు. ఏఐవైఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి బుగత అశోక భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుగత అశోక్ మాట్లాడుతూ ముందుగా అందరికీ ఏఐవైఎఫ్ 64వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైందని అన్నారు. యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి లౌకిక ప్రజాస్వామిక ఆలోచనను నైతిక విలువలను మానవత్వాన్ని పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నిరంతరం కృషి సల్పుతున్నదని అన్నారు. 18 ఏళ్లకే ఓటుహక్కు కావాలని పోరాడి సాధించిన చరిత్ర ఏఐవైఎఫ్ కు ఉందన్నారు. ఎన్నికల సమయంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 8 ఏళ్ళలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా దేశవ్యాప్తంగా యువతను పక్కదారి పట్టిస్తూ మోసం చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆధానిలకు కట్టబెడుతున్నారు, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు యువత మొత్తం పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఇటు రాష్ట్రంలో కూడా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీలు, పిజీలు పూర్తిచేసుకుని ఉద్యోగ అవకాశాలు లేక చెన్నై బెంగళూరు కేరళకు వెళ్లాల్సిన పరిస్థితి మన రాష్ట్ర యువతకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి యువతను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు జె.సుధాకర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను మోసంచేసిన మోదీ : ఏఐవైఎఫ్

బొబ్బిలి: అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బొబ్బిలి పట్టణంలో ఉన్న గంటి ప్రసాదం స్మారక భవనం వద్ద అఖిల భారత యువజన సమైక్య డివిజన్‌లి లికార్యదర్శి ఎస్ గణపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా అఖిల భారత యువజన సమైక్య జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి కోట. అప్పన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుంటే రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నోరు మెదపక పోవడం సిగ్గుచేటు అని అన్నారు ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారకపోతే రాబోయే ఎన్నికల్లో పాలకులకు నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రవికుమార్ యువజన సమైక్య నాయకులు సంతోష్, ఎస్ రాంబాబు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ ఆలోచనను తక్షణం విరమించుకోవాలి

సీపీఐ సహాయ కార్యదర్శి ఎ.ఆనందరావు

రామభద్రపురం: వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకణ ఆలోచన తక్షణం కేంద్రప్రభుత్వ విరమించుకోవాలని జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి అలమండ ఆనంద రావు అన్నారు. బుధవారం మండల కేంద్రం లోకంప్లెక్స్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భం గా అయి న మాట్లాడరు. కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో వున్న కంపెనీలన్నీ అమ్మేసి కార్పొరేట్ శక్తులకు ఆ డబ్బులను దారబోస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేస్తే వామపక్ష పార్టీలు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ ప్రజల ను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. సిఐటియు నాయకులు బ లస శ్రీను మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువులధరలు పెంచి ప్రజలు నడ్డి విరిచిందని అన్నారు. పేదల ప్రభుత్వాలనీ చెప్పుకోని అధికారంలోకి వచ్చిన తర్వాత వారి యొక్క సొమ్ములను దోచుకుని కార్పొరేట్ శక్తులకు దార బోయడం ఎంతవరకు సమంజసం అన ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని స్టీల్ ప్లాంట్ ను ఎవరు అమ్మలేరు ఎవరూ కొనలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

చారిత్రాత్మక ముందడుగు : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడం చారిత్రాత్మకంగా ఒక ముందడుగు అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. విమానాశ్రయం వల్ల ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. సవరవల్లి వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిర్వహించిన బహిరంగ సభలో ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వల్ల ఈ ప్రాంతం ఆర్థికంగా, పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా, పర్యాటక పరంగా ఎంతో అభివృద్ధి చెంది, రూపురేఖలు మార్చుకొని అగ్రగామిగా రూపొందుతుందని చెప్పారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు పెట్టాలని, నెల్లిమర్ల ఎంఎల్ఏ బడ్డు కొండ అప్పలనాయుడు కోరారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, సస్య శ్యామలం చేసేందుకు తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టును కూడా మంజూరు చేశారని చెప్పారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం వల్ల భోగాపురానికి గొప్ప భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

ఢిల్లీ, హైదరాబాద్ ఎయిర్‌పోర్టులకు ధీటుగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మి స్తామని, జీఎంఆర్ గ్రూపు ఛైర్మన్ గ్రంథి మల్లిఖార్జునరావు చెప్పారు. ఇప్పటి వరకు తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 11 ఎయిర్‌పోర్టులను నిర్మిం చిందని, 12వ ఎయిర్‌పోర్టును తమ ప్రాంతమైన ఉత్తరాంధ్రలోని భోగాపురంలో నిర్మిస్తుండటం గొప్ప విషయమని పేర్కొన్నారు. మూడేళ్ల లో నిర్మాణాన్ని పూర్తిచేస్తామని తెలిపారు. సభలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మంత్రులు బొత్స సత్యనారా యణ, ధర్మాన ప్రసాదరావు, గుడివాడ అమర్‌నాథ్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపిలు బెల్లాన చంద్రశేఖర్, ఎంవివి సత్యనారాయణ, ఎంఎల్‌సిలు డాక్టర్ సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, పాలవలస విక్రాంత్, వరుదు కల్యాణి, మాజీ ఉప ముఖ్యమంత్రులు పాముల పుష్పశ్రీవాణి, ధర్మాన కృష్ణదాస్, ఎంఎల్‌ఏలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, కడుబండి శ్రీనివాసరావు, కంబాల జోగులు, టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, జిసిసి ఛైర్మన్ శోభా స్వాతిరాణి, డిసిఎంఎస్ ఛైర్మన్ అవనాపు భావన, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరామినాయుడు, పలువురు రాష్ట్ర ఉన్నతాధికారులు, ఇతర జిల్లాల ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ఛైర్మన్లు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసిన టిడ్కోఛైర్మన్ జమ్మాన

విశాలాంధ్ర-పార్వతీపురం: బోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ ఫోర్ట్ శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పార్వతీ పురం శాసనసభ సభ్యులు అలజింగి జోగారావు, రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ లు బుదవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బొకేలు అందజేసి సత్కరించారు. నియోజక వర్గంలో ఎమ్మెల్యే జోగారావు చేస్తున్న కృషిని మెచ్చుకున్నారు. టిడ్కో ఛైర్మన్ చేసిన కృషిని కొనియాడారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి అభినందనీయం

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి అభినందనీయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం బోగాపురం వద్ద ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఘనస్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమనీ ఇందుకు భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ శంకుస్థాపనే చక్కని ఉదాహరణ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పార్వతీపురం నియోజకవర్గంలో చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయం అవడంలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి అభినందించడం చాలా ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమం విజయం వెనుక ఉన్న నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు, వైయస్సార్ కుటుంబ సభ్యులకు, నాయకులకు ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధి పనులు ఇన్‌ఛార్జి ఎంపీడీవో అప్పారావు పరిశీలన

విశాలాంధ్ర-కొమరాడ: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా జరుగుతున్న పనులలో బుధవారం గంగిరేగువలస జంఝావతి కాలువలో జరుగుతున్న ఉపాధి పనులలో ఇంచార్జ్ ఎంపీడీవో ఎల్‌వి అప్పారావు పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పని కావాల్సిన ప్రతి ఒక్కరికి పని కల్పించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి పని కల్పించాలంటే ఏపీవో బాలకృష్ణకు ఆదేశించారు ఉదయం మధ్యాహ్నం రెండు పూటలు పని కల్పించాలంటూ ప్రతి వేతనదారుడుకు 250 రూపాయలు వేతనం పడేలా పని చేయాలంటూ అలాగే వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ పని జరిగే ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు ఉంచుకోవాలన్నారు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

విశాలాంధ్ర-పార్వతీపురం: వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికచేసిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాకలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూంలో- 08963 293046 ఫోన్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలవలన ఏర్పడినసష్టాలు తదితర సమాచారాన్ని కంట్రోల్ రూంకు తెలియజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర -సీతానగరం: మండలం లోని లచ్చయ్యపేట, అంటిపేట, వెన్నెల బుచ్చెమ్మపేట గ్రామాల్లోని జరుగుతున్న ఉపాధి హామీపథకం పనులను ఎంపిడిఓ ప్రసాద్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. మస్టర్లు తనిఖీలు చేసారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేతన దారులకు నిర్దేశించిన కూలీడబ్బులు వచ్చే విధంగా రెండు పూటలా పనులు చేయాలని కోరారు. వేసవిఎండలు దృష్ట్యా తగు జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేయాలని కోరారు. ఆయనతోపాటు ఉపాధి హామీ పథకం మండల స్టాఫ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీసిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇప్పలవలసలో సాంకేతిక సమస్యల వలన మూడు రోజులు మాత్రమే పనులు పెట్టడం జరగలేదని ఎంపిడిఓ ప్రసాద్ తెలిపారు. ఈగ్రామంలో మూడు వారాలుగా పనులు లేవని సర్పంచ్ తెలిపినట్లు విశాలాంధ్రలో వచ్చిన వార్తకు ఆయన స్పందించి వివరాలు తెలిపారు. గురువారం ఇప్పల వలస వెళ్తానని చెప్పారు.

స్వయం సమృద్ధి సాధించాలి : ఐటీడీఏ పిఓ విష్ణుచరణ్

విశాలాంధ్ర-సాలూరు రూరల్/మక్కువ: దళారీల ప్రమేయం లేకుండా స్వయం సమృద్ధి సాధించాలని పార్వతీపురం ఐటీడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ అన్నారు. సాలూరు మండలం వలుగు చెన్నూరు, మక్కువ మండలం మార్కొండపుట్టి, అనసభద్ర గ్రామా లలో బుధవారం పర్యటించిన ప్రాజెక్టు అధికారి వన్‌ధన్ వికాస్ కేంద్రాలను (వి.డి.వి.కె), పసుపు ప్రాసెసింగ్ కేంద్రాలను, పసుపు పంటను పరిశీలించారు. మార్కొండపుట్టిలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. అటవీ ఉత్పత్తులు, స్థానికంగా లభించే ఉత్పత్తులను వి.డి.వి.కెలు సేకరించి విలువ ఆధారిత పెంచాలని ఆయన సూచించారు. ఉత్పాదకాల సేకరణ సమయంలో వడ్డీ వ్యాపారుల నుండి రుణాలు తీసుకోవడం వంటి పనులు చేయరాదని ఆయన చెప్పారు. . జీడి పప్పుకు మార్కెట్ లో గిరాకీ ఉందని, ప్రాసెసింగ్ లో సరైన చర్యలు చేపట్టి నాణ్యతలో రాజీ లేకుండా పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిపిఎంయు ఏపిడి వై.సత్యంనాయుడు, సాలూరు ఎపిఎం సింహాచలం, సిసి నిర్మల పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో అలసత్వం వద్దు

రికార్డులను పరిశీలించిన కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: విధుల నిర్వహణలో అలసత్వం వద్దని,ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గుమ్మలక్ష్మిపురం మండలంలోని ఎగువతాడికొండ అంగన్వాడీకేంద్రంను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం నాడు ఆయన ఆకస్మికంగా తనిఖీచేసారు. ఎగువతాడికొండ అంగన్వాడీ కేంద్రంలో గడపలోనే కూర్చుని ఆయన రికార్డులను పరిశీలించడాన్ని చూసిన వారంతా ఆశ్చర్య పోయారు. రికార్డులలో పిల్లలు, కిశోర్ బాలికలు, గర్భిణీలు, బాలింతలు, ఇటీవల ప్రసవించిన తల్లులవివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నమోదుకు వాస్తవవివరాలకు తేడాలు గమనించిన జిల్లాకలెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. ప్రసవించిన తల్లుల వివరాలు లేకపోవడం, తప్పులు నమోదు చేయడం, ప్రసవించి నాలుగురోజులయినప్పటికి యాప్ లో నమోదు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. అంగన్వాడీ సిబ్బంది, ఎ.ఎన్.ఎమ్, ఆశ వర్కర్స్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇచ్చిన వివరాలలో తేడాలు గమనించిన జిల్లాకలెక్టర్ ఇకపై ఇదేవిధంగా విధులు నిర్వహిస్తే తగుచర్యలు ఉంటాయని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది, అశావర్కర్, ఎ.ఎన్.ఎమ్, అంగన్వాడీసిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో తల్లులతో ముఖాముఖిగా మాట్లాడుతూ ఐరన్ మాత్రలు, పౌష్టిక ఆహారపదార్థాలకిట్, గుడ్లు సకాలంలో ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నారా, టేక్ హెూమ్ రేషన్ ఇస్తున్నారా అంటూ ఆరా తీసారు. గ్రామంలో రక్తహీనత గల పిల్లలు, తల్లుల వివరాలు తెలుసుకొని వారి సంఖ్యను తగ్గించాలని అన్నారు. వారికి సరైన అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో వంటగది, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఆహార పదార్థాల తయారీలో అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంద హాజరు పట్టీ, ప్రసవం జరిగిన వివరాలు, చికిత్స పొందుతున్న వారి వివరాలు పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్, శానిటేషన్ పరిశీలించారు. పారిశుధ్యం పక్కాగా పాటించాలని, డ్యూటీ డాక్టర్స్ శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. ప్రసవాల రికార్డ్ పరిశీలించగా ఇటీవల డెలివరీ అయిన తల్లుల వివరాలు లేకపోడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి తప్పులు జరిగితే తగిన చర్యలు ఉంటాయని అన్నారు.ప్రధానమంత్రి అవాస్ యోజన క్రింద ఇళ్ళు నిర్మిస్తున్న లబ్దిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయగౌరి, తహసీల్దార్ రాములమ్మ, వైద్యాధికారి ఎమ్. బుద్దేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బంది. అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా గౌడ సంఘం సమావేశాన్ని బుధవారం స్థానిక శ్రీ సూర్యకళా కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల గౌడ సంఘ నాయకులు పాల్గొని పార్వతీపురం మన్యం జిల్లా గౌడ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షునిగా మాన్యం రామకృష్ణ గౌడ్, జనరల్ సెక్రెటరీగా డా. బి. కిరణ్ కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాచమల్ల గణేశ్వరరావు గౌడ్, అదనపు కార్యదర్శిగా బాషిగాన వెంకటరమణ, మాన్యం శ్రీనివాస్ గౌడ్ లను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో గౌడ సంఘీయులను ఏకతాటిపై నడిపించి సంఘాన్ని బలపరుచుటకు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన సంఘీయుల పిల్లలకు విద్య వైద్యం నందు సహాయ సహకారాలు అందించుటకు నిర్ణయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లా నాయకులు మార్గాన్ని రామారావు గౌడ్, దీని సుందర్రావు గౌడ్, నిచ్చెన కోళ్ల గోపాల్ గౌడ్, మాన్యం రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి

ఐటిడిఏ పీవో కల్పన కుమారి

విశాలాంధ్ర -సీతంపేట: సీతంపేట ఎంసెట్ అర్హత పరీక్ష కోసం ఏర్పా టు చేసిన కోచింగ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ పీవో కల్పన కుమారి అన్నారు. బుధవారం సీతంపేట ఏపీఆర్జేసీ బాలికల గురుకుల కళాశాలను పీవో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదివి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ఎటువంటి ఒత్తిడికి లోనుకాకూడదని అన్నారు. విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అవసమయ్యే మెటీరి యల్ ను అందించాలని సూచించారు.అనంతరం అక్కడే ఉన్న బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించారు. మొదటి విడతలో జరిగిన నాడు నేడు పనులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.సీతంపేట ఐటిఐ కళాశాలను పీవో సందర్శించారు. కళాశాలలో ఉన్న అన్ని విభాగాలను పరిశీలించారు. కళాశాల నిర్వహణ చాలా బాగుందని, అన్ని విభా గాలకు ల్యాబ్ సౌకర్యం ఉందని అన్నారు. దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలలో విద్యుత్ సమస్య, నీటి సమస్య ఉందని పీవో దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పీవో సందర్శించారు. కళాశాల నిర్వహణ సక్రమంగా లేదని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించలేకపోవడంపై పీవో అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా 6 సంవత్సరాల క్రితం ఇచ్చిన కంప్యూటర్లను ఇప్పటికి వినియోగంలోకి తేకపోవడం ఏంటని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పీవో మాట్లాడారు. మరుగుదొడ్లు బాగులేవని, హాస్టల్స్ లో భోజనం బాగులేదని విద్యార్థులు చెప్పగా, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. అదే విధంగా వారం రోజుల్లో కళాశాలలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్ జ్యోతి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.గిరి, బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

వరహాల గెడ్డలో వ్యర్థాల తొలగింపు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీ పరిధిలో గల వరహాల గెడ్డలో పేరుకుపోయిన గుర్రపు డెక్క వంటి కలుపు మొక్కలను, ఇతర మొక్కలను,చెత్తను,సిల్ట్ ను బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా వ్యర్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. వరహాల గెడ్డ పరిసరాలలో ఆక్రమణాలను తొలగించడం జరుగుతుందని వరహాల గెడ్డలో చెత్త వెయ్యడం,ఆక్రమణలను చేయ్యడం నేరంగా భావిస్తూ అటువంటి వారిపై కఠిన చర్యలను తీసుకొనబడునని హెచ్చరించారు. అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, మున్సిపల్ కాంట్రాక్టర్ తిరుపతిరావు ఉన్నారు.

సీఎం సభకు తరలివెళ్ళిన బస్సులు

గమ్యాలకు చేరేందుకు బస్సులు లేక ప్రయాణికుల అవస్థలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సీఎం రాక కోసం విజయ నగరం జిల్లా పరిధిలో మొత్తం 75 బస్సులను కేటా యించ డంతో బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతమంతా కిటకిట లాడింది. బస్సులు లేక విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. విజయనగరం డిపో పరిధిలో ఏకంగా 110 బస్సులకు గాను 50 బస్సులను, ఎస్ కోట డిపో పరిధిలో 50 బస్సులకు 25 బస్సులను పంపడం వల్ల ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, బాలింత స్త్రీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రతిసారి సీఎం రాక కోసం ఇంత భారీ స్థాయిలో బస్సులను పంపడం పరిపాటిగా ఆర్టీసీకి మారింది. కనీసం ముందస్తు చర్యల్లో భాగంగా దీనిపై ప్రచారం నిర్వహిస్తే కొంత వరకు ప్రయాణాలు తగ్గి ప్రయాణికులు ఇబ్బందులకు గురి కాకుండా ఉంటారని పలువురు గుసగుసలాడుకున్నారు. ఏపీఎస్ఆర్టీసీ కార్పొరేషన్ లో ఉన్నప్పుడు ఇటు ప్రభుత్వంలో విలీనం అయి నప్పుడు కూడా ఇటువంటి ఇబ్బందులు గురికాక తప్పడం లేదు. దీనినే అభినగా తీసుకున్న ప్రైవేటువాహనదారులు ఆర్టీసీ ప్రాంగణంలోకి విచ్చేసి మరీ అధిక ధరలకు ప్రయాణికులను తీసుకువెళ్లారు. తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాణికులు అంతా బుధవారం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు ఇన్ని భారీస్థాయిలో బస్సులను పంపేట ప్పుడు ప్రచారాలు నిర్వహించాలని లేకుంటే ఎలాంటి ఇబ్బందులే తప్పవని పలువురు వాపోయారు, అలాగే ఉన్న తక్కువ బస్సుల్లో ప్రయాణికులు స్వయంగా ఎక్కించడానికి కనీసం ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడం శోచనీయం.

ఒడిస్సా రాష్ట్రంలో ప్రచారానికి బయలుదేరిన ఉత్తరాంధ్ర భక్తులు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : విజయనగరము జిల్లా ప్రబోధసేవా సమితి, ఇందూజ్ఞాన వేదిక ఆధ్వర్యములో ఈ నెల 4వ తేదీ నుంచి ఒడిషా రాష్ట్రంలో ప్రబోధసేవా సమితి ,ఇందూజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మే 15 వరకు పెద్ద ఎత్తున త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచారానికి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, రాయగడ తదితర ప్రాంతాలకు ప్రబోదానందా యోగీశ్వరుల భక్తులు బుధవారం విజయనగరం జిల్లా కమిటీ అధ్యక్షుడు వానపల్లి శంకరరావు అధ్వరములో వెళ్ళారు. తొలుత ఈ ప్రచారం కోరాపుట్, జైపూర్, ప్రాంతాల్లో ఉంటుందన్నారు. ఈ ప్రచారం లో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లోని అన్ని కమిటీ ల తో పాటు రాయగఢ్, ఖుర్దా కమిటీ లు ప్రతినిధులు, సభ్యులు పాల్గొంటున్నారని తెలియజేశారు. ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ఈ ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. దేవుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రతి ఒక్కరు ఉపయోగించుకావాలన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో అన్ని వర్గాలు ప్రజలు పాలోగ్గొని విజయవంతం చేయాలన్నారు. కోరుతున్నాం.. అనంతరము జైపూర్ ప్రచార కేంద్ర వేదిక వద్దకు చేరుకున్నారు. ..

సంక్షేమ క్యాలండర్ అందుచేత

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమం లో భాగంగా వివిధ సంక్షేమ పథకాలు ఏ నెలలో విడుదల అవుతాయని తెలియజేస్తూ ముద్రించిన సంక్షేమ క్యాలెండర్ ను మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు బుధవారం సచివాలయ సిబ్బందికి అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్షేమ క్యాలండర్ లో ప్రభుత్వం అర్హులకు అందచేస్తున్న అన్ని సంక్షేమ పథకాల వివరాలు పొందు పరిచి ఉంటాయని ఈ క్యాలెండరు ను సచివాలయం ఉద్యోగులు క్షుణ్ణంగా చదివి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందచేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వేణుమాధవ్ పలువురు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం జగన్మోహన్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం శంకుస్థాపన కార్యక్రమానికి బుధవారం సవరవిల్లి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి శాలువా కప్పి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ రఘురాజుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుశల ప్రశ్నలు వేశారు. కుటుంబ యోగ క్షేమాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎస్.కోట మండల ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం శంకుస్థాపన కార్యక్రమానికి సవరవిల్లి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకముగా ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి, ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, ఎంపీపీ సంది సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎమ్.వెంకటలక్ష్మి, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ గనివాడ సంతోషికుమారి బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండల పరిధిలో వైఎస్సార్సీపీ పార్టీ పరిస్థితిని సీఎం జగన్మోహన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పార్టీ ప్రతినిధిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రతినిధులు స్పష్టం చేశారు.

బోయవాల్మీకి, బెంతుఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానం వెనక్కు తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేతీర్మానంను వెనుకకు తీసుకోవాలని, వెనుకకు తీసుకోకపోతే మే 11నుంచి 72 గంటలపాటు కురుపాం నియోజకవర్గ కేంద్రంలో గిరిజన అభ్యుదయ, గిరిజన సమాఖ్య,గిరిజన విద్యార్థి, ట్రైబల్ రైట్,పోరం సంఘాల తరుపున నిరసన దీక్ష చేపడతామని హెచ్చరిస్తున్నట్లు గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఆరిక. చంద్రశేఖర్ తెలిపారు.

ఉద్దవోలు గ్రామం లో డ్రోన్ కెమారా ...

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బుదవారం భూసర్వే లో భాగంగా ఉద్దవోలు గ్రామం లో డ్రోన్ కెమారా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎదురెదురుగా మోటార్ సైకిళ్ళు ఢీ....

విశాఖ సమాచారం విలేకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: ఎదురెదురుగా మోటార్ సైకిళ్ళ ఢీకొనడంతో విలేకరికి తీవ్ర గాయాలు మరో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి చెందిన సామురోతు సింహాద్రి నాయుడు విశాఖ సమాచారం దినపత్రిక విలేకరిగా పని చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం పెదబొండపల్లి నుండి బందలుప్పి మీదుగా మక్కువ మోటార్ సైకిల్ పై వెళ్లుచుండగా మార్గమధ్యలో లచ్చిరాజుపేట బందలుప్పి గ్రామాల మధ్య గల చెరువు మలుపు వద్దకు వచ్చేసరికి ఎదురుగా మోటార్ సైకిల్ పై లచ్చిరాజుపేట నుండి బందలుప్పి వైపు వస్తున్న ఇద్దరు వ్యక్తులు ఢీ కొట్టడంతో రోడ్డుపై తుళ్ళి పడిపోయాడు. ఈసంఘటనలో ఎస్.ఎస్ నాయుడుకు తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు వెంటనే 108 వాహనంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అతనితో పాటు ఆ ఇద్దరి వ్యక్తులను కూడా అదే వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

అశోక్ ను కలిసిన చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం: కేంద్ర మాజీ మంత్రి, పూసపాటి అశోక్ గజపతి రాజును బుదవారంనాడు విజయనగరంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు పార్వతీపురం నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ గూర్చి, ఈనెల 12న టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కార్యక్రమం గూర్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.

నూతన మోటార్ అమరిక పనులను దగ్గరుండి చూస్తున్న పంచాయతీ ఈఓ కుర్మారావు

విశాలాంధ్ర -పాతపట్నం: మేజర్ పంచాయతీ శివశంకర్ కాలనీలో పాతపట్నం గ్రామానికీ నీటి సర్పరా చేస్తున్నా యంత్రం మరమ్మతుల దృష్ట్యా నీటి సరఫరాలో పలు మార్లు అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్యతోపాటు గ్రామ దేవత ఉత్సవాలు దృష్ట్యా త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త గా నూతన మోటారు అమరిక పనులను పంచాయతీ ఈఓ కుర్మారావు దగ్గర ఉండి చేపట్టారు. ఈయనతోపాటు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

సీఎం జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే కడుబండి..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయ నగరం జిల్లా భోగాపురంలో అంతర్జా తీయ విమానాశ్రయం శంకుస్థాపన కార్యక్రమానికి గాను విజయనగరం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండిని ముఖ్యమంత్రి జగనన్న కుశల ప్రశ్నలు సంధించారు. పార్టీ కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు.

సీఎం ను కలిసిన డీసీసీబీ చైర్మన్

చినరామునాయుడు ఆరోగ్యంపై సీఎం ఆరా

విశాలాంధ్ర-వేపాడ : జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డిని మండలంలోని నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నా ఆరోగ్యం ఎలావుంది అని ఆప్యాయంగా పలకరించారు. డీసీసీబీచైర్మన్ పదవిని రైతుల సంక్షేమం కోసం వినియోగించాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికల కోసం అహర్నిశలు కష్టపడి తిరిగి మన

ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా గట్టిగా కృషి చేయాలని సీఎం ఆదేశించారని డీసీసీబీ చైర్మన్ చిన రామునాయుడు అన్నారు.

మన్యం ప్రాంతాల్లో పెద్దఎత్తున టీటీడీ హిందూ ధర్మ ప్రచారం

విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

విశాలాంధ్ర-సీతంపేట: సీతంపేట మన్యం ప్రాంతాల్లో మతమార్పిడులను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలయాల నిర్మాణం ద్వారా టీటీడీ పెద్దఎత్తున హిందూ ధర్మ ప్రచారం చేస్తోందని విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి కొనియాడారు. టీటీడీ రూ.6 కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వం స్వామివారి ఆలయ విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం శారద పీఠాధిపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఇదివరకు అరకు, పాడేరు తదితర గిరిజన ప్రాంతాల్లో దాదాపు 40 ఆలయాల నిర్మాణం చేపట్టిందన్నారు. ఇదేక్రమం లో గిరిజన ప్రాంతమైన సీతంపేటలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణం అద్భుతంగా నిర్మించారని చెప్పారు. ఈ నెలలోనే రంపచోడవరంలో టీటీడీ శ్రీవారి ఆలయానికి మహాసంప్రోక్షణ జరగనుందన్నారు.గిరిజన ప్రాంతాల్లోని అమాయక గిరిజనులను కొన్నివిదేశీ మతాలవారు మతమార్పిడులు చేయిస్తున్నారని చెప్పారు. ఈ ఆలయ నిర్మాణానికి కృషి చేసిన టీటీడీ చైర్మన్ శ్రీ వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, స్థానిక ఎమ్మెల్యే వి.కళావతికి అభినందనలు తెలియజేశారు. అనంతరం టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం మీడియాతో మాట్లా డుతూ హిందూ ధర్మప్రచారంలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీతంపేటలో నాలుగు ఎకరాల సువిశాలమైన స్థలంలో రూ.10కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. తిరుపతికి రాలేని భక్తులు ఇక్కడ స్వామివారిని దర్శించుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. భక్తుల కోసం కల్యాణ మండపం నిర్మించామని చెప్పారు. కార్యక్రమంలో టీటీడీ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

నెల్లిమర్లకు సిఎం వరాల జల్లు

విశాలాంధ్ర-భోగాపురం: నెల్లిమర్ల నియోజక వర్గానికి రాష్ట్రముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి వరాల జల్లు కురిపించారు. ఎంఎల్ఏ బద్దుకొండ అప్పలనాయుడు విజ్ఞప్తిని మన్నించి, అక్కడికక్కడే పలు ప్రాజెక్టులను మంజూరు చేశారు. కందివలస గెడ్డవద్ద బ్రిడ్జి నిర్మాణం, చింతపల్లి-మెంటాడ మధ్య రోడ్డు నిర్మాణానికి రూ.10కోట్లు, దారపురెడ్డి పాలెం వద్ద చంపావతినదిపై కాజ్వే నిర్మాణానికి రూ.2కోట్లు, భోగాపురం గ్రామంలో ఉన్న బట్టికాలువ మరమ్మతులకు రూ.కోటిన్నర, తుమ్మలపేట-గరికిపేట బిటి రోడ్డుకు రూ.2.5 కోట్లు, కొండవెలగాడ-రాళ్లవాక బిటిరోడ్డుకు రూ.2.5కోట్లు, పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని 46 తీరప్రాంత గ్రామాలకు రూ.35కోట్లు రూపాయలతో త్రాగు నీటి పథకానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. పెద్ద ఎత్తున సభకు పాల్గొన్న ప్రజానీకానికి వై ఎస్ ఆర్ సి పి కోశాధికారి కందుల రఘుబాబు భోగాపురంలో సుమారు 5 వేలమందికి భోజన ఏర్పాట్లు చేసారు

అనీమియా ముక్త భారత్ ప్రోగ్రాం నిర్వహించాలి

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జగన్నాథరావు

విశాలాంధ్ర-పార్వతీపురం/గరుగుబిల్లి: అనీమియా ముక్త భారత్ ప్రోగ్రాంను బుధ, శనివారాలు నిర్వహిం చాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉన్న పరిధిలో పలు సచివాలయాలను బుధ వారం ఆకస్మికంగా తనిఖీలను చేశారు. కొత్తూరు సచివాలయం పరిధిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాన్ని, గొట్టివలస సచివాలయం పరిధిలో జరిగిన టీకా కార్యక్రమంను సందర్శించారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. గర్భిణి స్త్రీలకు ఉపయోగపడే కిల్కారీ యాప్ గురించి ఆశాలకు అవగాహన ఏ మేరకు ఉందో సమీక్షించారు. ప్రతీ ఒక్క ఆశ, సి.హెచ్.డబ్ల్యు దగ్గర కిల్కారి నంబర్ ఉండాలని, ఎవరైనా గర్భిణీలు ఫోన్ ఎత్తకపోతే తిరిగి వారి చేత ఫోన్ చేయించి దాని ద్వారా వచ్చే ఆరోగ్య సూచనలు జాగ్రత్తగా విని పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు హాస్పిటల్ లోనే ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ముఖ్యంగా రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న అందరినీ గుర్తించి ప్రతీ నెల ఫ్యామిలీ డాక్టర్ కు చూపించి మందులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. రక్త లోపంతో బాధ పడుతున్న ప్రతీ ఒక్క కౌమార దశ లో ఉన్న ఆడపిల్లలను ప్రతీ నెల పరీక్షించి వారికి ఐరన్ మాత్రలు పౌష్టికాహారం మీద అవగాహన కల్పించా లని ఆదేశించారు. ప్రతీ బుధ వారం, శనివారం జరిగే అనీమియా ముక్త భారత్ ప్రోగ్రామ్ లో భాగంగా అవసరమైన ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ లు ,అలాగే గర్భిణీలు బాలింతలకు మధ్యాహ్న భోజన కార్యక్రమం తరువాత ప్రతీ రోజు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. రెడ్ కలర్ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఉన్నాయా లేదా అని సమీక్షించారు. అర్హులైన ప్రతీ పిల్లవానికి క్రమం తప్పకుండా టీకాలు వేయాలని సూచించారు. అలాగే హెల్త్ %ఒ% వెల్నెస్ సెంటర్ దగ్గర అవసరమైన మందులు మరియు పరీక్షలు ఉన్నాయో లేదో సమీక్ష చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇసిఆర్ పి (%జుజత్రా%) నిధులతో నిర్మిస్తున్న ఆరుపడకల వార్డుపనులపై

శ్మశాన వాటిక ఆక్రమణను గుర్తించిన రెవిన్యూ సిబ్బంది

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని పెద దుంగాడ రెవిన్యూలో రియల్ భూముల్లో అదృశ్యమైన స్మశాన వాటిక అనే శీర్షికన బుధవారం విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన వార్తకు స్పందించిన తహశీల్దార్ యస్. కృష్ణంరాజు మండల సర్వేయర్ జి.అప్పలనాయుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామలక్ష్మి లను పంపించి సర్వే చేపట్టారు. కాగా ఈ సర్వే ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నాటికీయ పరిణామాల మధ్య సాగింది. ఉదయం 11 గంటల నుంచి చేపట్టిన సర్వే స్మశాన వాటిక చుట్టూ బౌండరీ నిర్ధారణకు ప్రక్కనవున్న సర్వే నంబర్ల నుండి బౌండరీని గుర్తించేందుకు సర్వే చేపట్టినట్లు చేయగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో వర్షపు చినుకులు రాలడంతో సర్వే నిలిపివేసి కార్యాలయానికి చేరుకొని మరల 3 గంటల సమయంలో మిషన్ సర్వే చేసేందుకు వెళ్ళగా మిషన్ పనిచేయకపోవడంతో మరో గంట సర్వేకు అంతరాయం కలిగింది. అలాగే స్మశాన వాటిక బౌండరీ గుర్తించి రియల్ వ్యాపారి వేసిన లేఅవుట్ లో ఆక్రమణకు గురి అయినట్లు గుర్తించారు. అయితే ఇదే వెంచర్కు ల్యాండ్ కన్వర్షన్ పెట్టినప్పుడు మండల సర్వేయర్ సర్వే చేసి వెంచర్లో స్మశాన వాటిక ఉన్నట్లు ఈ సర్వేయర్ గుర్తించ లేదా అని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా పెద దుంగాడ రెవిన్యూ సర్వే నంబర్ 36-2లో 0.62 సెంట్లు లేఅవుట్ యజమాని ఆక్రమించి స్మశాన వాటికపై రోడ్లు వేసినట్లు గుర్తించి బౌండరీ నిర్ధారణ చేశారు. లిఈ విషయమై తహసిల్దారు కృష్ణంరాజుని వివరణ కోరగా సిబ్బందితో శ్మశాన వాటిక సర్వే చేయించి ఆక్రమణ గుర్తించామని

తదుపరి జెసిబితో గురువారం నాడు ఆక్రమణను తొలగించి కంచే వేయించడం జరుగుతుందన్నారు.ఈ సర్వేలో వీఆర్వో రామానుజం, సచివాలయ సర్వేయర్లు సాయి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పట్టణ సిఐ కృష్ణారావు

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యంజిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాలు, సూచనలు, సలహాల మేరకు ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారావు తెలిపారు. బుదవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పార్వతీపురం పట్టణంలో తరచుగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలు నివారించడంకోసం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించి సహకారాన్ని అందించాలన్నారు. వేసవిసెలవుల కారణంగా టీనేజ్ కుర్రవాళ్ళు బైక్ లు నడపాలని ఉత్సాహంతో ఉన్న ప్పటికీ తల్లిదండ్రులు వారిని అదుపులో ఉంచండని విజ్ఞప్తి చేశారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి పబ్లిక్ రోడ్డుపై వాహనాలను నడపకుండా ప్రమాదాలను నివారించండని తెలిపారు. తల్లిదండ్రులు, పెద్దలు, పోలీసు వారు చెప్పే జాగ్రత్తలు పాటించకపోవడం వలన ఈనెల 1 న ఒక మైనర్ బాలుడు తన స్నేహితుడివద్ద రాయల్ ఎన్ఫీల్డ్ వాహనంతీసుకుని అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ వాహనాన్ని అదుపుచేయలేక ఒక వృద్ధ మహిళను ఢీకొట్టడంవలన ఆమె మరుసటిరోజు ఆసుపత్రిలో చనిపోయిందన్నారు. ఈకేసులో ఒక ఇంటర్మీడియట్ విద్యార్థిపై కేసునమోదు చేయబడిం దన్నారు. ఈకేసు ఉన్నందువలన ఆవిద్యార్థికీ భవిష్యత్తు ప్రశ్నార్థక"మన్నారు. ఆ వాహనంయొక్క యజమానయిన ఒకమహిళకూడా తన వాహనాన్ని లైసెన్స్ లేని వ్యక్తికి ఇచ్చి డ్రైవింగ్ చేయించి నందు వలన నిందితురాలిగా పరిగణించబడ తారన్నారు. ఇదేవిధంగా సంక్రాంతి పండగ సమయంలో జనవరి 15న గరుగుబిల్లి గ్రామానికి చెందిన ఒక యువ కుడు అతని స్నేహితుడు ఇద్దరు ఒక గ్లామర్ వాహనంపై ప్రయాణిస్తూ వాహనం వేగాన్ని నియంత్రిం చలేక ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీద ఉన్న డివైడర్ను పూల కుండని బలంగా ఢీ కొన్నారు. తలకు గాయమై అదేరోజు మరణించిన సంఘటన తెలిసిందేనని తెలి పారు. ఈసంఘటనలో కూడా చనిపోయిన కుర్ర వాడికి లైసెన్స్ లేదని, దీనికారణంగా వాహన యజమాన ఆకుర్రవాడి తండ్రి తన ఎదిగొచ్చిన కొడుకుని కోల్పోవడంతోపాటు ఈకేసులో నిందితుడిగా ఉండాల్సి వచ్చిందన్నారు. మైనర్లు వాహనాలు నడిపిన ట్లయితే సదరు వాహనాలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. ఆయనతో పాటు పార్వతీపురం పట్టణ ఎస్ఐ ప్రక్రుద్దీన్ పాల్గొన్నారు.

కడుం పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర- కొత్తూరు : మండలం కడుం జిల్లా పరిషత్ హైస్కూల్ 2002 టెన్త్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మంగళవారం జరి గింది. చాలామంది తమ కుటుంబాలతో వచ్చి వేదికపై తమ తమ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఎక్కడెక్కడో వివిధ ఉద్యోగాల్లో జీవనాన్ని సాగిస్తున్న వేరు తాము ఆనాటి జ్ఞాపకాలును గుర్తుచేసుకున్నారు. 54మంది ఆనాటి పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలు ఈ ఆత్మీయ కలయకలో పాలుపంచుకున్నారు. సమావేశంలో ఒక్కొక్కరిగా వేదికపైకొచ్చి తమ తమ వివరాలు చెప్పుకున్నారు. అందరూ కలిసి విందులో పాల్గొన్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం విజయవంతానికి పోలీస్ శాఖలో పనిచేస్తున్న మాతల రాజేష్ ముఖ్యభూమిక వహించారు.

కామ్రేడ్ ఆర్ఎస్ఎం శ్రామిక రాజ్యం స్థాపనకై పోరుటయోధుడు

ఆయన ఆశయాలలో నడుచుకోవడం నిజమైన నివాళి

ద్వితీయ వర్ధంతి సభలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర-బెలగాం : కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి కారల్ మార్క్స్ చూపిన కమ్యూనిజం బాటలో శ్రామిక రాజ్యం స్థాపనకై అలుపెరగని పోరాట యోధుడిగా పార్వతీపురానికి వన్నెతెచ్చిన కమ్యూనిస్టుగా అమరుడైన కామ్రేడ్ ఆర్ఎస్ఎం ఆశయాలలో నడుచుకోవడమే ఆయనకి నిజమైన ఘన నివాళులర్పించినట్లవుతుందని వక్తలు అన్నారు. బుధవారం స్థానిక గిరిజన సామాజిక భవనంలో కామ్రేడ్ ఆర్ఎస్ఎం ద్వితీయ వర్ధంతి సభ సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొల్లి గంగునాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో పార్వతీపురం మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ మన్యం జిల్లాలో మంచి కామ్రేడ్ గా రెడ్డి శ్రీరామ్మూర్తి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళులన్నారు, మునిసిపల్ వైస్ చైర్మన్ యిండుపూరు గుణేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి ప్రత్యేకత కలిగి ఉన్న కామ్రేడ్ అన్నారు. పార్వతీపురం పట్టణ వాసులకు ఆయన లేని లోటు తీరనిదని, ఆయనను అనుసరించిన కామ్రేడ్స్ మాత్రమే ఆర్ఎస్ఎం లోటును తీర్చగలరన్నారు. పార్వతీపురం ప్రధాన రహదారిలో ఏదో ఒక జంక్షన్ వద్ద ఆయన విగ్రహం ఏర్పాటుకు తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వక్తలు సిపిఎం శ్రీకాకుళం జిల్లా నాయకులు భవిరి క్రిష్ణమూర్తి, సిపిఎం విజయనగరం జిల్లా కార్యదర్శి మూడడ్ల క్రిష్ణమూర్తి, సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, పట్టణ నేత్ర వైద్యులు డా. యాళ్ల వివేక్, ప్రముఖ కవులు గంటేడ గౌరునాయుడు, పక్కి రవీంద్ర నాథ్ పట్నాయక్, ఎన్జీఓ అధ్యక్షులు జివిఆర్ఎస్ కిశోర్, ఆర్ఎస్ఎం సతీమణి రెడ్డి శ్రీదేవి తదితరులు ఆర్ఎస్ఎం తో తమకున్న సాన్నిహిత్యాన్ని ఆయనతో తమకున్న అనుబంధాన్ని సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మన్యం జిల్లా కమిటీ సభ్యులు ఎం. తిరుపతిరావు, వై. మన్మధరావు, వి. ఇందిరా, బంటు దాసు, కొల్లి సాంబమూర్తి, గొర్లి వెంకటరమణ, ఎస్.వై నాయుడు, రెడ్డి శ్రీదేవి కుటుంబ సభ్యులతో పాటు జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత వర్షాలకు రైతన్నలకు అపారనష్టం

నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలని వేడుకోలు

విశాలాంధ్ర-వంగర: బుధవారం కురిసిన భారీ వర్షం, ఇటీవల కురిసిన వర్షాలకు రైతులకు అపార నష్టం కలిగిస్తున్నాయి. మొక్కజొన్న, వరి కోతలు కోసిన పంటచేలు తడిసి అపార నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొక్కజొన్న పంటలను తలగాం, ఎం.శీతారంపురం, వంగర, కొప్పరవలస, కొండ చాకరాపల్లి, శివ్వాం, మద్దువలస, నీలయ్యవలస, బాగింపేట, అరసాడ, కొత్తవలస, కొప్పర, తదితర గ్రామాల్లో ఈ పంటను వేశారు.ప్రస్తుత అకాల వర్షాలకు, గతంలో గాలులకు జొన్న పంట నేల మట్టం కావటం తదితర కారణాలు వల్ల పంటలు పాడై రైతులకు నష్టాలు మిగులుస్తున్నా యని తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జొన్నరైతు పరిస్థితి ఈవి ధంగా వుండగా వరి రైతులకు ఈ వర్షం పూర్తిగా నష్టాల ఊబిలోకి నెట్టేసిందని రైతులు కంట కన్నీరు పెడుతున్నారు. మండలంలో మగ్గూరు,మరువాడ, ఇరువాడ, కొనంగిపాడు, గీతనాపల్లి తదితర గ్రామాల్లో వందలాది ఎకరాలలో వరిపంట నీటి మునిగి ఉంది. దీంతో అందరికీ అన్నం పెట్టే రైతన్న ఈ ఏడాది కష్టాల కొలిమిలో ఎదురీతకు గురయ్యాడు. కొన్ని నెలలు వర్షాభావం వెంటాడగా, ప్రస్తుతం బుధవారం, ఇటీవలగా కురుస్తున్న వర్షాలకు జొన్న, వరి తదితర పంటలు తడిసి రైతులకు తీవ్ర నష్టాలకు గురిచేసిందని చెప్పాలి. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలనష్టాలకు రైతుసాగు విస్తీర్ణం తగ్గింది. పెట్టుబడి పెరిగింది. అంతే కాకుండా గిట్టుబాటు ధర కల్పించలేదు. మొక్కజొన్న, వరి,అరటి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. వరి రైతుల కష్టాలు ఇంకా కొనసాగుతున్నాయి. రైతులు ఎన్నోవిధాలుగా నష్టాలు పాలౌతున్నప్పటికీ ప్రభుత్వ సాయమూ అందదని రైతులు విమర్శిస్తున్నారు. వ్యవసాయ ఉపకర ణాలపై సబ్సిడీ పూర్తిగాఎత్తివేసినట్లు ఆరోపణలున్నాయి. ఇలా ఒకటీ రెండూ కాదు, రైతులకు అన్నింటా కష్టాలే. సగటు రైతు 2023 ?సగటు రైతు 2023 సంవత్సరంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడ ని చెప్పాలి. ఈ మండలం, జిల్లా పూర్తిగా వ్యవసాయ రంగంపై ఆధారపడింది. 80శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. తోటపల్లి, పెదంకలాం, సాగునీటి జలాశ యాలు ఉన్నా అవి లక్ష్యానికి అనుగుణంగా ఈ ఏడాది సాగునీరు అందించడం లేదు. ఆధునీకరణ పనులు కూడా జరగకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఈ మండల రైతులు అన్ని రకాలుగా నష్టపోతున్నానూపట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి

భోగితల్లి పండగకు ప్రత్యేక ఏర్పాట్లు

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలో రానున్న సోమ, మంగళ, బుధవారాల్లో జరగనున్న భోగితల్లి గ్రామదేవత పండుగ సందర్భంగా పెదభోగిలి, జోగమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచులు బొన్నాడ తేరేజమ్మ గురునాయు, కల్యాణపు సింహాచలం ఆధ్వర్యంలో రహదారుల పరిశుభ్రత, నీలాటి రేవులను శుభ్రం చేయడం, రక్షిత మంచినీటి పథకాలను శుభ్రం చేసే కార్యక్రమాలను బుధవారం చేపట్టారు. కమిటీ సభ్యులు వాహనాలు పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం స్థలాలు పరిశీలించి తగు ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. ప్రధాన రోడ్డులో, సిరిమాను తిరిగే ప్రాంతాల్లో కొమ్మలు రెమ్మలు కొట్టే చర్యలను బుధవారం నిర్వహించారు. ప్రధానంగా మంగళ, బుధవారాల్లో ట్రాఫిక్ నియంత్రణ గూర్చి చేపట్టవలసిన చర్యలపై ఎస్ఐ నీలకంఠం బుధవారం కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు. సిరిమానురథం తిరిగే ప్రాంతాలను కూడా ఆయన కమిటీ సభ్యులతో కలిసి ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 2 లక్షల మంది వస్తారని కమిటీ సభ్యులు ఆయనకు తెలియజేశారు. దీనిపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే విద్యుత్‌పై ఏఈ సోమేశ్వరరావు, సిబ్బంది కసరత్తు చేశారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇదిలాఉండగా మొదటిరోజు సోమవారంనాడు తొలెళ్ళ ఉత్సవ కార్యక్రమంనాడు సీతానగరం, పెదభోగిలి, బుడ్డిపేట, అప్పయ్యపేట, జోగమ్మ పేటలో ఐదు ప్రోగ్రాంలు ఉండగా, మంగళవారంనాడు సిరిమానురథం ఉత్సవసంబరంలో ఊరేగింపు సమయంలో రథంముందు కేరళ డ్రమ్స్, కోలాటం, తప్పెటగుళ్ళు, డిజె తీన్మార్, చోడవరం డ్రమ్స్, శక్తి వేషాలు, రేలా రేలారే, పులివేషాలు, బాణా సంచా మందుగుండు సామాగ్రిని కల్చడం తదితర కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారంరాత్రి 10గంటల నుండి వేకువఝాము వరకు ఈఖడు గ్రామంల్లోని వీధుల, డాన్స్ బేబీ డాన్స్ షోలు, బుర్రకథలు దాదాపు పది చోట్ల నిర్వహించే చర్యలు తీసుకుంటున్నామని పండుగ నిర్వాహకులు చెప్పారు. ఆయా గ్రామాలకు చెందిన కమిటీ సభ్యులతోపాటు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలు, యువతకూడా ఉత్సాహంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ పండుగ విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పండుగముందు రోజు ఆదివారం ఆయాగ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించడం గూర్చి ఒక వినూత్న కార్యక్రమం చేయడంతో పాటు సోమవారం పండుగపై బైక్ ర్యాలీగా ప్రచారాన్ని చేస్తున్నట్లు తెలిపారు. మరో వైపు భోగితల్లి స్టిక్కర్లు, టీ షర్టులు, బ్యాడ్జీలు,కరపత్రాలు పంపిణీ కూడా చేస్తామని చెప్పారు.

రెడ్డి శ్రీరామమూర్తికి ఘన నివాళి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: దేశంలో పెరుగుతున్న మతోన్మాదం.. కార్పొరేట్ శక్తులకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయడమే రెడ్డి శ్రీరామమూర్తికి నిజమైన నివాళి అని సీఐటీయూ సీనియర్ నేత జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస అన్నారు. ముందుగా రెడ్డి శ్రీరామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు అధ్యక్షతన ఎల్‌బిజి భవన్లో జరిగిన సీపీఎం నేత రెడ్డి శ్రీరామమూర్తి రెండవ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సీపీఎం పార్టీ అభివృద్ధికి విశేషమైన కృషి చేసిన మహనీయుడు శ్రీరామమూర్తి అని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి, నిత్యం ప్రజలతో మమేకమైన ప్రజా నాయకుడు అని ఆయన బాటలో నేటితరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.లక్ష్మి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జగన్ మోహన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రమణ, సిఐటియు జిల్లా నాయకులు రవి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు హరీష్ పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: వి.టి.అగ్రహారం, కొత్త మజ్జి పేటలో గల ఎన్.టి.సి.చర్చ్‌లో జరిగిన క్రిస్టియన్ నాయకుల సమావేశంలో బ్రదర్. మైఖేల్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా క్రైస్తవ సమాజము క్రీస్తు ప్రేమను సమాజానికి చాటి చెప్పాలన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో చర్చి లపై దాడులు జరుగుచున్న సంఘటనలు విని చింతిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో మత సామరస్యాన్ని కాపాడవలసిన వారు క్రైస్తవ ప్రార్థన మందిరాలపై దాడులు చేయడం మంచిది కాదని అన్నారు. వ్యక్తిగత దాడులు అరికట్టి ప్రభుత్వం క్రైస్తవులకు రక్షణ కల్పించి మత సామరస్యాన్ని కాపాడాలని అన్నారు. ప్రతి క్రైస్తవుడు క్రీస్తు సిలువను మోయాలని అన్నారు. ఒకప్పుడు బాంబులు పట్టిన చేతులతో ఈ రోజు బైబిల్ పట్టుకొని క్రీస్తు సువార్తను ప్రకటిస్తున్నాను అని అన్నారు. వి.టి.సి ప్రిన్సిపాల్ ఎన్సీ టి.ఆనంద్ బాబు మాట్లాడుతూ నిన్నువలె నీ పొరుగువాని ప్రేమించుమని క్రీస్తు నేర్పిన బోధలు క్రియల రూపంలో సమాజానికి చూపించాలని కోరారు. డా.పి. ప్రేమానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిషప్ ఎం పాల్సన్, డా.బి.ఉదయ చంద్ర, రెవ.ఎస్.మధు, రెవ.డి.ఎలిషా, బిషప్ దేవ ప్రసాద్, రెవ సైమన్ సుధీర్ రెవ ఏసురత్నం, రెవ జయప్రకాష్, గోకా రమేష్, రెవ. ఎస్.రేవ వి.అబ్రహం, నికోదేమస్, పాస్టర్ ఎస్ జాన్, బి.ఇమ్మనుయేల్, రెవ డేవిడ్ పాస్టర్, ఎం.దీపు తదితరులు జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాలుగేళ్ల తరువాత ఉత్తరాంధ్ర అభివృద్ధి గుర్తొచ్చిందా..?

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి సుజయ్ కృష్ణ రంగారావు

విశాలాంధ్ర - బొబ్బిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్లుగా ఎక్కడ ఉన్నారు..? నిద్రలో ఉన్నారా.. పాలన మరిచి ఆరాచకాలతో కాలం వెళ్లదీస్తున్నారా అంటూ టీడీపీ మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు జగన్ పరిపాలన తీరుపైన తీవ్రస్థాయిలో విమర్శించారు. నాలుగేళ్లు తర్వాత ఇప్పుడు ఆకస్మాత్తుగా ఉత్తరాంధ్ర అభివృద్ధి జగన్‌కి గుర్తుకు రావడం విడ్డురంగా ఉందని సుజయ్ ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భోగాపురంలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి మరోమారు శంకుస్థాపన చేయడం హాస్యాస్పదమని సుజయ్ అన్నారు. భోగాపురంలో అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరగాలనే చిత్తశుద్ధితో కేంద్రాన్ని ఒప్పించి అనుమతులు తీసుకువచ్చిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకి అప్పటి కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి అశోక్ గజపతిరాజుకి దక్కుతాయని సుజయ్ అన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు మధ్యలో ఎయిర్పోర్ట్ నిర్మాణం జరిగితే ఉత్తరాంధ్ర అభివృద్ధి దోహదపడుతుందనే తలంపుతో ఆనాడు భోగాపురం ఎయిర్పోర్ట్ స్థలాన్ని ఎంపిక చేసి కేంద్రాన్ని ఒప్పించిన నాయకుడు చంద్రబాబు అని సుజయ్ స్పష్టం చేశారు. టీడీపీ హయాంలోనే స్థల సేకరణ దాదాపు పూర్తి చేసి అన్ని అనుమతులకు అనుకూల పరిస్థితులు ఏర్పాటు చేసామని సుజయ్ తెలిపారు. కొందరు వైసీపీ నేతలు కోర్టులను ఆశ్రయించి స్థల సేకరణ కొంతమేర అడ్డుకున్న సంగతి జగన్ మర్చిపోయారా అని సుజయ్ ప్రశ్నించారు. విజయనగరం జిల్లాకు చెందిన బొత్స సత్యన్నారాయణ ఏకంగా ఆనాడు ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రధాని మోడీకి లేఖలు రాశారని, ప్రభుత్వ సంస్థని కాదని ప్రయివేటు సంస్థకు ఎందుకు పనులు అప్పగిస్తున్నారని అనేక ఆరోపణలు అశోక్ గజపతిరాజుపై విమర్శలు చేసి ఇప్పుడు బొత్స ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో సాధించిన సాగు నీటి ప్రాజెక్టులను నాలుగేళ్లుగా గాలికి వదిలేసి ఎన్నికల సమయం ఆసన్నమయ్యేసరికి పనికి రాని ప్రాజెక్టులకు మరల శంకుస్థాపన కార్యక్రమాలకు జగన్ సర్కార్ దిగడం ఓ నీచమైన చర్యగా సుజయ్ అభివర్ణించారు. నిజంగా జగన్‌కి భోగాపురం ఎయిర్పోర్ట్, రామతీర్థసాగర్ ప్రాజెక్ట్‌పై చిత్తశుద్ధి ఉంటే నాలుగేళ్లగా ఎక్కడ ఉన్నారని ఏం చేశారని మండిపడ్డారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు ఆలోచన చంద్రబాబు విజన్‌కి అద్దం పడుతుందని, చంద్రబాబు శంకుస్థాపన చేసిన డేటా సెంటర్‌కి మరోమారు శంకుస్థాపన నాలుగేళ్ళ తర్వాత జగన్ చెయ్యడాన్ని ప్రజలంతా నవ్వుకుంటున్నారని అన్నారు. ఉత్తరాంధ్రలో ఒక్క సీటుకూడా గెలవలేరని పీకే టీమ్ సర్వే చెప్పడంతో జగన్ సరికొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. జగన్ డ్రామాలకు మరోసారి ఉత్తరాంధ్ర వాసులు మోసపోవడానికి సిద్ధంగా లేరని ప్రత్యేక హోదా ఏమయ్యింది..? వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి ఎంత నిధులు తెచ్చారు? పోలవరం నిర్మాణం ఏమయ్యింది..? ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఎందుకు ఆలస్యం అయ్యింది..? ఉత్తరాంధ్రలో ఏ ఏ పరిశ్రమలో తమరు నెలకొల్పారు, స్టీల్ ప్లాంట్‌పై మీ చిత్తశుద్ధి ఏమయ్యిందని? రాజధాని నిర్మాణం ఏమయ్యింది..? రాష్ట్రాన్ని ఎంతగా అప్పులోకి దిగజార్చారు? జగన్ ఈ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పగలరా అని సుజయ్ సవాల్ విసిరారు.

ఘనంగా గురాన అయ్యలు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జనసేన నాయకులు గురాన అయ్యలు జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానులు బుధవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జొన్నగుడ్డిలో మెడి కవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం, పుష్పగిరి ఆసుపత్రి సౌజన్యంతో కంటివైద్య శిబిరం నిర్వహించారు. పెద్ద ఎత్తున పేదలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. వారికి ఉచి తంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పలు ఆశ్రమం, వినవేటి ఆశ్రమం, నిరా ఆశ్రమం, సాయి సమాజం, పలు దేవాలయాల్లో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే స్వామిస్ బ్లడ్ బ్యాంకులో యువత పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. అనంతరం జీవికేబ్ టల్లో అభిమానుల సమక్షంలో బర్త్‌డే కేకును కట్‌చేసి వేడుకలను జరుపుకున్నారు. జిల్లాలో జనసేన నాయకులు, కార్యకర్తలు పుష్ప గుచ్ఛాలతో అయ్యలుకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

అక్రిడేషన్ల మంజూరుకు ఆన్‌లైన్లో దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: 2023–2024 కాలపరిమితికి గాను జారీ చేయు అక్రిడిటేషన్లకు సంబంధించి ఆన్ లైన్ ప్రక్రియ మొదలైనట్లు, జిల్లాలోని సంబంధిత పాత్రికేయులకు దరఖాస్తు సమర్పించుకొనేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ బుధవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.38లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన ఆయా పత్రికలు, టీవీలు, న్యూస్ ఏజెన్సీలకు చెందిన ప్రతినిధులు ఈ నెల 03వ తేదీ నుంచి మే నెల 15వ తేదీలోగా %ఱఞ.ఱజుతీ.ప్రఙ.ఱఅ% అనే వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్ ప్రక్రియలో దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు. సదరు జీవో మేరకు జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, అవసరమైన డాక్యుమెంట్లు పీడీఎఫ్ ఫార్మాట్లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, దరఖాస్తుదారు సంతకం కూడా ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియ అనంతరం సంబంధిత అప్లికేషన్ ప్రింట్ తీసి, వాటితో పాటు అప్లోడ్ చేసిన డాక్యుమెంట్లు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి, శ్రీకాకుళం వారి కార్యాలయంలో మే నెల 16వ తేదీలోగా అందజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

- వెబ్ సైట్లో పేర్లు యాడ్ చేయించుకోవాలంటే... ఆయా పత్రికలు, టీవీల పేర్లు వెబ్ సైట్లో యాడ్ చేయించు కొనేందుకు జీవో నెం.38లో పేర్కొన్న మాదిరిగా టీవీ సంస్థలైతే తాజా వార్షిక పన్ను చెల్లింపు పత్రాలు, ఐబీ లైసెన్స్, సర్టిఫికెట్, ఆర్.ఎన్.ఐ.కు సమర్పించిన తాజా వార్షిక పన్ను చెల్లింపు నకలు కాపీ, పేజీల సంఖ్య, సర్కులేషన్ వివరాలతో కూడిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కేబుల్ టీవీలకు సంబంధించి కేబుల్ టీవీ యాక్టు - 1995 నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ సమర్పించాలని పేర్కొన్నారు.

గ్రంథాలయానికి రీడింగ్ చైర్లు వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: శృంగవరపుకోట శాఖా గ్రంథాలయానికి ఎస్.కోట మండలం ఉసిరి గ్రామానికి చెందిన పిల్లా రామకృష్ణ రూ.12 వేలు విలువ చేసే 20 రీడింగ్ చైర్లను బుధవారం వితరణగా అందజేశారు. చైర్లు వితరణగా అందజేసిన న్యాయవాది రామకృష్ణకు గ్రంథాలయ అధికారి దామోదర శ్రీధర్, పాఠకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉచిత వేసవి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర - తెర్లాం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వేసవి బేస్ బాల్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ పాఠశాల తెర్లాంలో మండల విద్యాశాఖ అధికారి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు 31వ తేదీ వరకు జరుగుతాయని పీడీ జి.బంగారు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడంగి కేజీబీవీ పీఈటీ స్వప్న, స్థానిక గ్రంథాలయ అధికారి ని.ఎస్.కృష్ణమూర్తి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మొరాయించిన ఆర్టీసీ పార్సిల్ లారీ

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని అరిగిపాలెం -సోంపురం గ్రామాల మధ్య ఆర్టీసీ పార్సిల్ లారీ నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. విజయనగరం ఆర్టీసీ డిపోకి చెందిన ఈ పార్సిల్ లారీ వేపాడ నుంచి ఎస్.కోట వైపు వెళ్తుండగా అనూహ్యంగా ఇంజన్ ఆగిపోవడంతో సుమారు గంటసేపు ట్రాఫిక్‌కి అంతరాయం కలిగి అటు ఇటు వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. దాంతో అరిగిపాలెం గ్రామానికి చెందిన న్యాయవాది గాలి ఈశ్వరరావు స్పందించి కొంతమంది వ్యక్తులను సమీకరించి అక్కడ నుండి జాకేరు రోడ్డు వరకు తోయించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్డు పక్కన నిలిచేలా చేయడంతో ట్రాఫిక్ క్లియర్ అయింది.

శివాలయానికి ఊరేగింపుగా ధ్వజస్తంభం తరలింపు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: శృంగవరపుకోట శివారు సీతంపేట గ్రామంలో కొత్తగా గ్రామస్థులంతా కలిసికట్టుగా నిర్మించుకుంటున్న శివాలయంలో ఏర్పాటు చేసే ధ్వజస్తంభాన్ని భారీ ఊరేగింపుతో మేళతాళాలతో భక్తులు బుధవారం తరలించారు. ఈ ధ్వజస్తంభం కొరకు ఎస్.కోట మండలం కాపుసోంపురం గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో సుమారు 44 అడుగుల గల టేకు చెట్టును గుర్తించారు. బుధవారం ఉదయం ఆ టేకు చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కట్ చేయించి ఎంతో సంబరంగా ఎడ్ల బండిపై గ్రామానికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు మాట్లాడుతూ భక్తులు, దాతలందజేసిన సహ కారంతో శివాలయాన్ని ఎంతో సుందరంగా నిర్మిస్తున్నామని, దాతల సహకారంతో ధ్వజస్తంభం కూడా సమకూరిందన్నారు. కొద్దిరోజుల్లో శివాలయం ప్రతిష్ఠ పూజలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

బాణాసంచా కాల్పుల్లో నల్లబిల్లికి ప్రథమ బహుమతి

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో గత నెల 25న నిర్వహించిన శ్రీ దుర్గాలమ్మ తల్లి పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన బాణసంచా పోటీల్లో మండలానికి చెందిన నల్లబిల్లి గ్రామ వాస్తవ్యులు గొంప మల్లు నాయుడు గెలుచుకున్నారు. బాణసంచా పోటీల్లో గెలుపొందిన వ్యక్తికి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ చేతుల మీదుగా మొదటి బహుమతి రూ.90 వేలను అందజేశారు. అనంతరం గ్రామంలో దుర్గాలమ్మ తల్లి మారు పండగ నిర్వహించగా బాణసంచా పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న నల్లబిల్లి వాస్తవ్యులు తనవంతు సాయంగా రూ.5 వేల ఖరీదైన మందుగుండు సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండుపాటి సత్తిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరలో ఇంటర్న్‌షిప్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో బుధవారం సర్విసెస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంక్యు బేషన్ స్టార్టప్ వల్ల ప్రయోజనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ శ్రీధర్, జి గోవిందరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ని వి రమణ మూర్తి నాయుడు, ఎంబీఏ విభాగాధిపతి కే.సత్యం తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాటిముంజెలు, కాయలు తీసుకుంటే ఆరోగ్యం భేష్

- శరీరానికి అధిక పొటాషియం లభ్యత
- తాటిముంజు శరీరాన్ని డిహైడ్రేషన్ బారి నుండి కాపాడుతుంది

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వేసవికాలంలో లభించే తాటిముంజులు, కాయలను తినడం వలన మన ఆరోగ్యం భేషుగ్గా ఉంటుందని ప్రముఖ న్యూట్రీషియన్స్‌తో పాటు వైద్యాధికారులు నిర్ధారిస్తున్నారు. తాటిముంజుల్లో శరీరానికి అత్యవసరమయ్యే కర్బోహైడ్రేట్లు మీరు తెలుసుకోండి.. తాటిముంజుల్లో విటమిన్లు ఏ, బి, ఐరన్, జింక్, కాల్షియం, పొటాషియం వంటివి శరీరానికి లభిస్తాయి. వేసవిలో విరివిగా లభించే తాటిముంజులు, కాయలు తినటం వలన ఆరోగ్యం భేషుగ్గా ఉంటుంది. తాటిముంజుల్లో అధికమొత్తంల్లో ఉండే విధంగా పొటాషియం అధిక మోతాదులో లభిస్తుంది. అలాగే శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాలు తగ్గించి మంచి కొలెస్ట్రాలు ఉత్పత్తి చేస్తుంది. తాటిముంజులు గుండె సమస్యలు రాకుండా కాపాడటంతో పాటు ఒళ్లు చల్లబడుతుంది. వేసవి ఎండలో డిహైడ్రేషన్ బారిన శరీరం పడకుండా తాటిముంజు కాపాడుతుంది. తాటిముంజును తినటం వలన ఒంటికి పూర్తి శక్తినిస్తుంది. ఈ తాటిముంజులను బ్రెస్ట్ క్యాన్సర్లు నిరోధించటంలో పాటు ఇతర క్యాన్సర్లు రాకుండా చేస్తుంది. అధిక బరువు, గుండె సమస్యలు,మధుమేహం ఉన్న వారు కూడా ఈ తాటిముంజులను తినవచ్చు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు కూడా ఈ తాటిముంజులను తినవచ్చు. చికెన్ పాక్స్ వచ్చిన రోగులు కూడా ఈ తాటిముంజులను తింటే శరీరాన్ని చల్లగా ఉంచి దురదను తగ్గిస్తుంది. శరీరానికి వచ్చిన వడదెబ్బ తగలకుండా నిరోధిస్తుందని, గ్యాస్, ఎసిడిటి, మలబద్ధకం ఉన్న వారు కూడా ఈ తాటిముంజులను విరివిగా తినటం వలన ఫలితం ఉంటుందని ప్రముఖ న్యూట్రీషియనిస్టు చెబుతున్నారు. తాటిముంజుల్లో కాలరీస్ తక్కువగా ఉండి అధిక శక్తినిచ్చే గుణం ఉంది. ఈ తాటిముంజులను తినటం వలన శరీరానికి మినరల్స్, న్యూట్రియన్స్ వంటివి అందజేయటంతో పాటు గ్లూకోజ్ స్థాయిలను కూడా చక్కగా ఉంచుతుంది. మరిందుకు ఆలస్యం ఈ కాలంలో లభించే తాటిముంజులు లేదా కాయలను విరివిగా తిని శరీరాన్ని చల్లబరుచు కోవటంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించుకోండి.

- తాటిముంజుల్లో శరీరానికి మేలు చేసే పోషకాలు..

తాటిముంజులు లేదా కాయలు తినటం వలన శరీరానికి మేలు చేసే మినరల్స్, విటమిన్లు వంటి పోషకాలు లభిస్తాయి. తాటిముంజులను తింటే వేడి రీర లక్షణాలు మెరుగుగా ఉంటాయి. గుండె మెరుగుగా ఉండటంతో పాటు డిహైడ్రేషన్ బారి నుండి కాపాడుతుంది. అలాగే బ్రెస్ట్ కేన్సర్లను నిరోధించే గుణంతో పాటు చెడు కొలెస్ట్రాలు మార్చే శక్తి ఈ తాటిముంజులకు ఉంది. అయితే బాగా ముదిరిన తాటిముంజులను తింటే అరుగ పోయే ప్రమాదం కూడా ఉన్నందున నిల్వలేని లేత ముంజులను తినటం మేలు.

- డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్
సూపరింటెండెంట్, ఎస్.కోట సిహెచ్‌సి